# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## PRAKASAM DISTRICT COMMITTEE

P S.BHAVAN,
P S BHAVAN ROAD, ONGOLE,
☎ 9490300350 Fax: 08592 232288
E-mail:cpmprakasam@gmail.com


**గౌరవనీయులు రావెళ్ళ కిశోర్ బాబు గారికి,**
**సిపియం ప్రకాశంజిల్లా కమిటి తరపున వ్రాసుకొన్న అర్జీ.**

**ఆర్యా,**

**విషయము : ఎ) జిల్లాలో మంచినీటి సమస్యను పరిష్కరించడం.**
**బి) విషజ్వరాలను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవడం.**
**సి) ఆత్మహత్యలు చేసుకొన్న పొగాకు రైతులకు 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి.**

* * * *

జిల్లాలో ప్రజల పరిస్థితులు జఠిలంగా మారాయి. త్రాగునీటి అవసరాల కోసం ఏర్పాటుచేసిన 15 ట్యాంకులలో నీరు నెలరోజుల క్రితమే అయిపోయింది. కొన్నింటిలో వున్నా అడుగంటిపోయినవి. వీటి ద్వారా సరఫరా అవుతున్న సుమారు 700 గ్రామాలకు నీరు నిలిచిపోయింది. వారంతా నీరు కొనుక్కోవడమో లేక అందుబాటులో వున్న ఫ్లోరిన్ నీరు, కలుషిత జలాలను త్రాగడమో చేస్తున్నారు. పర్యవసానంగా అనారోగ్యం పాలవుతున్నారు. దీనికి తోడు మున్సిపాల్టీలలో, పంచాయితీల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా వుంది. విషజ్వరాలు పెరిగినవి. డెంగ్యూ విజృంభించింది. ఇప్పటి వరకు నలుగురు మరణించారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం నుండి తగినంత స్పందన లేదు. వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సిపియం జిల్లా కమిటి డిమాండ్ చేస్తుంది.

**డిమాండ్స్ :**

1) నాగార్జున సాగర్ నుండి 2 టి.యం.సి.ల నీటిని విడుదల చేసి 15 వాటర్ ట్యాంకులు, 226 చెరువులకు నీరు నింపాలి. అప్పటి వరకు గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి.
2) ఆరోగ్యశ్రీ కార్డులో డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలను కూడా చేర్చాలి.
3) రిమ్స్‌లో ప్లేట్‌లెట్స్ మిషన్, మందులు తగిన ఎక్యుప్‌మెంట్స్ ఏర్పాటు చేయాలి. జిల్లా వ్యాపితంగా ఖాళీగావున్న డాక్టర్లు, నర్సుల పోస్టులను భర్తీచేయాలి.
4) పంచాయితీలకు పారిశుధ్యం కోసం అదనపు మందులు, నిధులు కేటాయించాలి. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి.
5) పొగాకు పంటవేసి ధర గిట్టు బాటుకాక ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి.
6) పొగాకు రైతుల వద్ద నిల్వవున్న పొగాకుని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి.
7) కౌలురైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఋణసదుపాయం కల్పించాలి.
8) గ్రామాలలో ఆన్‌లైన్‌లోకిఎక్కని రైతుల పాస్‌పుస్తకాల సమస్యలను పరిష్కరించాలి. తగినంత మంది సర్వేయర్లను రిక్రూట్ చేసుకోవాలి.

అభినందనలతో

పూనాటి ఆంజనేయులు

సిపియం జిల్లా కార్యదర్శి.

ఒంగోలు,
14-9-2015.